మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 8.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 252 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నవమి

శనివారం, సూర్యోదయం: 6-29, సూర్యాస్తమయం: 6-24. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 8-17 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 11-28 వరకు. వర్జ్యం: ఉదయం 7-54 నుంచి ఉదయం 9-30 వరకు. రాహుకాలం: ఉదయం 9-28 నుంచి ఉదయం 10-57 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-30 నుంచి ఉదయం 8-05 వరకు. అమృతకాలం: పగలు 1-29 నుంచి పగలు 3-05 వరకు.

పునర్విభజనపై ఉమ్మడి పోరు



7 రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ..

మార్చి 22న చెన్నైలో సమావేశం

› II

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



### పంట గొర్రెలపాలు

లక్షా 80 వేలు పెట్టి సాగు చేసిన పంట.. సాగునీరందక కండ్ల ముందే ఎండిపోయింది. దీంతో రూ.18 వేలకే గొర్రెల మేత కోసం ఇలా వదిలేశాడు రైతు సంగెం బాలయ్య. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లోని దృశ్యమిది.

### కాలుతున్న మోటర్లు

కరెంటు కోతలు, సాగునీటి వెతల నేపథ్యంలో పంటలు కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. లోడ్ పెరిగి వ్యవసాయ బోర్లు కాలిపోతున్నాయి. మహబూబ్‌నగర్‌లో శుక్రవారం రిపేరు కోసం రైతులు తీసుకువచ్చిన మోటర్లివి.



# ఎట్ల తెర్లయిపాయెరా నా తెలంగాణ!

## కేసీఆర్ పాలన సాగుకు స్వర్ణయుగం.. నేడు కాంగ్రెస్ ఏలుబడిలో ఎవుసం ఆగమాగం

## దశాబ్దం క్రితం నాటి దుర్భిక్ష దృశ్యం పునరావృతం.. దగా పడి దిక్కులు చూస్తున్న రైతాంగం

### నిన్న సాగుబడి.. నేడు కూలబడి!



సాగు సంక్షోభంపై ప్రత్యేక వ్యాసం..7లో

సుజలాం.. సుఫలాం.. సస్యశ్యామలాం.. ఈ జాతి ఆకాంక్ష. ఏడుపదుల స్వతంత్ర భారతావనిలో దాన్ని సాకారం చేసిన ఘనత.. ఆవిర్భావానంతర తెలంగాణ దశాబ్దకాలపు చరిత్ర. సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామలమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ! ఉమ్మడి పాలనలోని నిత్య దుర్భిక్షం, సాగు ధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం.. అన్నింటినీ మాయం చేసి, తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆరే! రైతును రారాజును చేసిన హరితహాసం ఆ పాలన.

**కేసీఆర్ పాలన సుజల, సుఫల, హరితభరిత చరిత! అది తెలంగాణ శిరస్సున ఆకుపచ్చని తలపాగా! అది అన్నదాత నెత్తిన సాగు సగర్వమైన స్వర్ణకిరీటం!**

ఇప్పుడేమైంది? ఒక్కసారే అంతా ఎట్ల మాయమైంది? ఏ పాడు దిష్టి తగిలి సాగుబడి కూలబడింది? పాడు తెగులు ఏదో సోకినట్టు.. పచ్చని చేను కండ్లముందరే ఎందుకు ఎండింది? చెరువు ఎందుకు అడుగంటింది? ప్రాజెక్టులు ఎందుకు పడావు పడ్డయ్? నిన్నటిదాకా నీళ్లు పారిన కాలువల్లో తుప్పలెందుకు మొలిచినయ్? ఏ తప్పు తెలంగాణను తెర్లు చేసింది? ఏ నిర్ణయం దశాబ్దం కిందటి దుర్భిక్షంలోకి నెట్టింది?

కాంగ్రెస్ రాగానే కానికాలం, కష్టకాలం ఎందుకు మొదలైంది? అప్పులే పెట్టుబడిగా, కన్నీళ్లే దిగుబడిగా.. నేడు దిగాలుపడి దిక్కులు చూస్తున్నాడు రైతు. కేసీఆర్‌మీది కక్ష, కాళేశ్వరం మీది కోపంతో ప్రాజెక్టులను ప్రభుత్వమే ఎండబెడితే.. దానికి కర్షకులు కన్నీటిశిస్తును చెల్లిస్తున్నరు. పుష్కలంగా ఎరువులు, విత్తనాలతో రంది లేకుండా సాగిన ఎవుసం.. నేడు ఒక్క బస్తాకోసం క్యూలైన్లలో తండ్లాడుతున్నది. రైతుబంధు రాక, భరోసా లేక.. అప్పుకాగితమై ఆగమైతున్నది. పదేండ్లు రెప్పపాటైనా పోని కరెంటు.. ఇప్పుడు మళ్లీ గోసపుచ్చుకుంటున్నది. అడుగంటిన బోర్లు! కాలుతున్న మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు! పన్ను కట్టలేదని పట్టుకెళ్తున్న స్టార్టర్లు! గుంటెడు భూమిని తడిపేందుకు ట్యాంకర్ల కొద్దీ కన్నీళ్లు! ఊరిడిశి పోవాల్నో, ఉరిపోసుకుని సావాల్నో తెల్వని స్థితిలో.. నిన్నటి అన్నపూర్ణ! నేడు ఆత్మహత్యల కోన! ఆగమైన కూన.. మన తెలంగాణ!

### ఇప్పటికీ రాలిన మట్టిపూలు 443

## ఉరేసుకున్న పత్తి రైతు



5 ఎకరాలకు వచ్చింది 30 క్వింటాళ్ల దిగుబడే

2 లక్షలకు చేరిన అప్పు

రుణమాఫీ కాక మనస్తాపం › 10

ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం

## కరెంటు కోతలు కాళరాత్రులు!

- కాంగ్రెస్ పాలనలో కర్షకులకు కష్టాలు
- కరెంటు కోసం రాత్రివేళ రైతుల పడిగాపులు
- అర్ధరాత్రి పూట బావుల వద్దకు పరుగులు
- కాలుతున్న బోరు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు
- పదేండ్ల తర్వాత మళ్లీ పీడిస్తున్న పాత కష్టాలు
- కడుపుమండి రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- కలెక్టరేట్లు, కరెంటు ఆఫీసుల వద్ద ధర్నాలు
- విద్యుత్తు సంక్షోభంతో అప్రకటిత కోతలు › 11
- మార్చిలోనే ఇట్ల.. ఎండలు ముదిరితే ఎట్ల?



### ఎమ్మెల్యే నా బామ్మర్ది

## పంట ఎండుతున్నా పట్టించుకోలె

ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య కనీసం ఇటు దిక్కు చూడలె › 10

రైతు ఎమ్మ బాలరాజు ఆవేదన



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సెషన్ ప్రారంభం › 11

## 10న గ్రూప్-1 ఫలితాలు

11న గ్రూప్-2, 14న గ్రూప్-3 జీఆర్ఎల్ విడుదల › 9

నియామక పరీక్షల ఫలితాల షెడ్యూల్ ప్రకటించిన టీజీపీఎస్సీ

## టెన్త్ ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్

### 21 నుంచి పరీక్షలు

హాల్‌టికెట్లు విడుదల › 9

ఎగ్జామ్‌కు హాజరుకానున్న 5.09 లక్షల మంది విద్యార్థులు

రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు







